PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :1 | పేజీలు :3

# తెలంగాణ నీ అయ్య సొత్తా, నీ అయ్య జాగీరా..

- కేసీఆర్ పై కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు



ప్రభాత గమనం, హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపిత అని పిలవడాన్ని తీవ్రంగా ఖండించిన కడియం శ్రీహరి.. ఆయన తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణకు జాతిపిత ఎలా అయ్యారో చెప్పాలని నిలదీశారు. జాతిపిత అని పిలవడానికి సిగ్గుండాలంటూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల సమస్యలపై స్పందించని వ్యక్తిని, అసెంబ్లీకి రాని వ్యక్తిని తెలంగాణ జాతిపితగా ఎలా గుర్తిస్తారు అంటూ కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అధికారంలో ఉన్న 10 ఏళ్ల పాలనలో.. రాష్ట్రం బాగుపడటం కంటే కేసీఆర్ కుటుంబమే ఆర్థికంగా చాలా బలపడిందని కడియం శ్రీహరి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అందరూ.. ఏదో ఒక కుంభకోణంలో చిక్కుకున్నారని పేర్కొన్నారు.



## వచ్చే నెల 15లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ

3 లో

: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులకు మోక్షం ఎప్పుడో?




2 లో



## బిల్లులు పడక బాధితుల నానా అవస్థలు

- గ్రామ స్థాయి నుంచి పైఅధికారుల వరకు వెళ్లినా అపరిష్కృతం
- పొంతనలేని సమాధానాలతో బాధితులకు తీవ్ర ఇక్కట్లు
- ఉన్న ఇండ్లను కూలగొట్టుకొని బిల్లులు పడక నిరుపేదల అరిగోస
- కేసముద్రం మండలంలో బాధితుల బాధలు వర్ణనాతీతం
- పట్టించుకోండి మహాప్రభో.. అంటూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు ఇండ్లు కట్టియ్యాలనే సంకల్పం, కనీసం ఉండేందుకు ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన అర్హులు.. తాము నివాసం ఉంటున్న ఇండ్లను కూలగొట్టుకొని నూతన ఇండ్లను నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు రాక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఐదు నెలల గడుస్తున్నా బాధితుల ఆర్జీలను పట్టించుకున్న నాధుడే లేకుండాపోయారు. గ్రామస్థాయి అధికారుల నుంచి మొదలు రాష్ట్రంలోని ఎండీ స్థాయి వరకు ఫిర్యాదులు చేసినా కనీసం స్పందన లేకుండా పోయిందంటే చూడండి మరి...బాధితులు ఎన్ని అవస్థలు అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా పని చేస్తుందో అవగతం చేసుకోవాలి. 'అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని ఉందన్న చందంగా' ప్రభుత్వ ప్రకటనలు, ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ప్రభుత్వ పెద్దల మాటలు గొప్పగా ఉన్నా, పని చేసే అధికారుల తీరు మాత్రం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.అలాంటి ఘటనలు కేసముద్రం మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి.

— ప్రభాత గమనం,మహబూబాబాద్

## సిద్దిపేట నుంచే పోటీ చేస్తా..

- బోధన్ మరో ఆప్షన్
- మే మొదటి వారంలో పార్టీ ఏర్పాటు
- తెలంగాణ పదం వచ్చేలా పార్టీ పేరు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ బరిలోకి ఉంటాం..
- తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత

3



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదంటే బోధన్ లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గురువారం ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం ఆమె మీడియాతో చిట్ చాట్ చేశారు. మే మొదటి వారంలో మంచి ముహూర్తం చూసుకొని పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. తెలంగాణనే తమ పార్టీ మదర్ బోర్డ్ అని ప్రకటించారు. తాము పెట్టబోయే పార్టీలో తెలంగాణ అనే పదం తప్పకుండా ఉంటుందని వెల్లడించారు.

— ప్రభాత గమనం, హైదరాబాద్

- రెండు వారాల పాటు కొన సాగింపు
- 28న రాష్ట్ర బడ్జెట్..
- గతేడాది కంటే మెరుగైన పద్దు తేవాలనేది సర్కార్ ఆకాంక్ష
- ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో కసరత్తు

3



## 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు




# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులకు మోక్షం ఎప్పుడో?

- బిల్లులు పడక బాధితుల నానా అవస్థలు
- గ్రామ స్థాయి నుంచి పైఅధికారుల వరకు వెళ్లినా అపరిష్కృతం
- పొంతనలేని సమాధానాలతో బాధితులకు తీవ్ర ఇక్కట్లు
- ఉన్న ఇండ్లను కూలగొట్టుకొని బిల్లులు పడక నిరుపేదల అరిగోస
- కేసముద్రం మండలంలో బాధితుల బాధలు వర్ణనాతీతం
- పట్టించుకోండి మహాప్రభో.. అంటూ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 19 (ప్రభాత గమనం): రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు ఇండ్లు కట్టియ్యాలనే సంకల్పం, కనీసం ఉండేందుకు ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. 5లక్షల ఆర్థిక సాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన అర్హులు.. తాము నివాసం ఉంటున్న ఇండ్లను కూలగొట్టుకొని నూతన ఇండ్లను నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు రాక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఐదు నెలల గడుస్తున్నా బాధితుల ఆర్జీలను పట్టించుకున్న నాధుడే లేకుండాపోయారు. గ్రామస్థాయి అధికారుల నుంచి మొదలు రాష్ట్రంలోని ఎండీ స్థాయి వరకు ఫిర్యాదులు చేసినా కనీసం స్పందన లేకుండా పో యిందంటే చూడండి మరి...బాధితులు ఎన్ని అవస్థలు అధికారులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా పని చేస్తుందో అవగతం చేసుకోవాలి. 'అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని ఉందన్న చందంగా' ప్రభుత్వ ప్రకటనలు, సీఎం మొదలు మంత్రులు, ప్రభుత్వ పెద్దల మాటలు గొప్పగా ఉన్నా, పని చేసే అధికారుల తీరు మాత్రం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.అలాంటి ఘటనలు కేసముద్రం మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి.

## మధ్యలోనే ఆగిన నిర్మాణం

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన పెసర రాధమ్మకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసింది. దీంతో తాను ఉండే మామూలు నివాసాన్ని సైతం కూల్చివేసి.. కొత్త ఇంటి పనులు షురూ చేసింది. అందరితో పాటు ముగ్గుపోసి.. ఇంటి పనుల ఫోటోలు క్రమం తప్పకుండా అధికారులకు ఇచ్చింది. అయితే బేస్‌మెంట్ కు రావాల్సిన బిల్లు తనకు రాలేదు. సమస్య ఏంటి అని ఆరా తీస్తే.. ఆధార్ నెంబర్ ఒకటి తక్కువగా కొట్టారని, బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ కార్డుకు లింక్ కాలేదని  అందుకే ప్రభుత్వం ఇచ్చే నగదు పడలేదని గ్రామీణస్థాయి అధికారులు చెప్పారు. అంతటితో తన ఆధార్ నెంబర్ మళ్లీ అప్డేట్ చేయించింది. తనకు ఉన్నటువంటి పోస్టల్ అకౌంట్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అకౌంట్‌లకు ఆధార్, మొబైల్ నెంబర్‌లను లింకప్ చేయించి యాక్టివేట్ చేయించారు. ఇది జరిగి సుమారు 5 నెలలు కావొస్తుంది. ఈ విరామంలో.. తన తోటి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారికి విడతలవారీగా వచ్చే నగదు వారి అకౌంట్లల్లో బిల్లులు పడుతున్నాయి కానీ, రాధమ్మ అకౌంట్‌లో మాత్రం నగదు పడక ఇంటి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. దీంతో బాధితురాలు లబోదిబోమంటోంది. ఉన్న చిన్నపాటి ఇంటిని కూలగొట్టుకొని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని కట్టుకుందామంటే ఇలా బిల్లులు రాక అరిగోసలు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది.

## ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం..

ఈ సమస్య గురించి.. గ్రామ పంచాయతీ కార్యదర్శికి, కేసముద్రం మండల అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థకు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కావడం లేదు. మానుకోట జిల్లా కలెక్టర్ కి.. 3 నవంబర్ న ఫిర్యాదు చేసిన ఆమె. ఓ వారంపాటు చర్యలు తీసుకుంటారని వేచి చూసింది. అయినా పరిష్కారం కాకపోవడంతో..గత సంవత్సరం 29 డిసెంబర్ న రాష్ట్ర గృహనిర్మాణ సంస్థకు వినతిపత్రం అందజేసింది. మరోవారం వేచి చూసి పరిష్కారం కాకపోవడంతో.. ట్విట్టర్ ద్వారా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ, గృహనిర్మాణ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఇలా అందరినీ ట్యాగ్ చేస్తూ తన సమస్యను జనవరి 5న వివరించింది. అయినా నేటికి తన సమస్యకు పరిష్కారం దొరకలేదు.

## యంత్రాంగం స్పందిస్తేనే..

ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం కష్టాలు బిల్లు వచ్చేది ఎప్పుడు ఇండ్లు కట్టేది ఎప్పుడు సీఎం సారూ అంటూ బాధితులు మొర పెట్టుకుంటున్నారు. కాళ్ల చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగినా.. అధికారులు మాత్రం నిమ్మకు నెరేతినట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్క ఆధార్ నంబర్ సరిచేయడానికి 5నెలలు గడుస్తున్నా ఇంతా వరకు క్లియర్ చెయ్యని వైనం. కనీసం బేసిమెంట్ లెవల్ బిల్ పడక మండల కేంద్రంలో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు, మంత్రులు చొరచూపి, ఒకసారి రాష్ట్రస్థాయిలో కఠినంగా ఆదేశాలు ఇస్తే తప్పా పరిష్కారం కావు. మరీ ప్రభుత్వ పెద్దలు స్పందిస్తారా.. లేదా అనేది వేచి చూడాల్సిందే.

## అధికారుల నిర్లక్ష్యం..



వాస్తవానికి సమస్య హౌసింగ్ కార్పొరేషన్ లోనే పరిష్కారం కావాలి కానీ అక్కడ అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారంటే ఇక రాష్ట్రస్థాయిలో ఎంతమంది బాధితులు ఇలా ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హౌసింగ్ కార్పొరేషన్ లో వినతిపత్రం ఇచ్చి 2 నెలలు కావొస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు, స్వయంగా వెళ్లి కలిసి అడిగితే సరైన సమాధానం లేదు. ఏ అకౌంట్ కి నగదు పంపిస్తున్నారో చెప్పండి మహాప్రభో అంటే కనీసం ప్రతిసమాధానం లేదు. " పడతాయ్, ఎందుకు వస్తున్నారు..?, పడతాయ్ అని చెప్పినం కదా రావడం ఎందుకు.? ఏ అకౌంట్ లో పడతున్నాయో మాకు కూడా తెలియడం లేదు" అంటూ అతి తీవ్ర నిర్లక్ష్యపు సమాధానాలు హౌసింగ్ కార్పొరేషన్ లోని అకౌంట్స్ అధికారులు చెప్తున్న దుస్థితి. సాంకేతిక సమస్యలు ఉన్నతాస్థాయి అధికారుల వద్దనే పరిష్కారం కాకపోతే ఎవరి వద్ద క్లియర్ అవుతాయ్.? అర్హురాలి ఆధార్ నెంబర్ తప్పుగా ఎంట్రీ చేసింది ఎవరు..?, ఇవాళ్టికి ఈ బాధితురాలి సమస్యకు అసలు కారకులు అధికారులు కాదా..?, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం అయితే కమిషనర్ వరకు వెళ్లాల్సి వచ్చేదా..? కమీషనర్ ఆఫీసులో అకౌంట్స్ అధికారులు నిర్లక్ష్యపు సమాధానాలు అసమర్ధతనానికి నిదర్శనం కాదా..? ప్రజాప్రతినిధులకు ట్విటర్ వేదికగా ద్వారా విన్నవించినా కనీసం స్పందన లేదంటే ఈ బాధితురాలు ఇంకా ఎవరికి మొరపెట్టుకోవాలి.? రాధామ్మ లాంటి బాధితులు ఇంకా ఎంతమంది ఉండాలి? ఏమీ తెలియని నిరుపేదల నిస్సహాయుల పరిస్థితి ఏంటి.? ఆఫీసులకు వచ్చి వినతలు ఇస్తేనే పట్టించుకోవట్లేదు, ఆ ఆఫీసుల మెట్లు ఎక్కని వాళ్ల పరిస్థితి ఏంటి..? వీళ్లకు న్యాయం జరిగేది ఎట్లా...? అని అనేక ప్రశ్నలు వస్తున్నాయి....

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కేసముద్రం ఫిబ్రవరి 19(ప్రభాత గమనం) : విలేజ్ కేసముద్రంలో శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ అని కొనియాడారు.శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ కౌన్సిలర్ మేకలశారద సురేష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిలి నరసింహారెడ్డి కనుకుల రాంబాబు, ఎలగలబోయిన అనిల్, మాసాడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, సముద్రాల మహేష్, కమటం స్వామి,నారబోయిన రమేష్ ,కషరమైన కుమార్, దేవేందర్,గూబ శ్రీకాంత్, రుద్ర సందీప్, సునీల్ యాదవ్, సట్ల అనూన్, శివ, కార్తీక్ రెడ్డి, కోడి కుమార్, తోట భరత్, శ్రీనివాస చారి, సందీప్ చారి,యాసీన్ , సాదిక్, ఆరిఫ్, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి నమూనా సేకరణపై విద్యార్థులకు అవగాహన




కేసముద్రం ఫిబ్రవరి 19(ప్రభాత గమనం) : కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణపై విద్యార్థినులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరించే విధానం, భూసార పరీక్షల వలన ఉపయోగాలు వంటి అంశాల పై శిక్షణ ఇచ్చారు. మట్టి పరీక్షలు నిర్వహించిన అనంతరం మట్టిలో ఉన్న పోషకాలను అనుసరించి పంటలు సాగు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా సేంద్రియ ఎరువుల వినియోగంతో సాగుచేసిన పంటలు అధిక దిగుబడి వస్తాయని మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్, ఏవో బానోత్ వెంకన్న అన్నారు. నేల సంరక్షణ పై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కలుగి ఉంటే నాణ్యమైన పంటలు పండిస్తే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని విద్యార్థులకు వారు వివరించారు. అనంతరం వారు పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యవసాయ విస్తారణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట నుంచే పోటీ చేస్తా..

- మే మొదటి వారంలో పార్టీ ఏర్పాటు
- తెలంగాణ పదం వచ్చేలా పార్టీ పేరు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ బరిలోకి ఉంటాం..
- తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత

**ప్రభాత గమనం, హైదరాబాద్:**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదంటే బోధన్‌లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.
గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించిన అనంతరం ఆమె మీడియాతో చిట్ చాట్ చేశారు. మే మొదటి వారంలో మంచి ముహూర్తం చూసుకొని పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. తెలంగాణనే తమ పార్టీ మదర్ బోర్డ్ అని ప్రకటించారు. తాము పెట్టబోయే పార్టీలో తెలంగాణ అనే పదం తప్పకుండా ఉంటుందని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తామేనని చెప్పారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో తామే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. తెలంగాణలో బీజేపీ అనేది క్రమంగా కనుమరుగు అవుతున్నదన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీతో కలిసి పోటీ చేస్తామని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి తమ పార్టీ గుర్తుపైనే పోటీ చేస్తామని స్పష్టం చేశారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**ఎక్సైజ్ సీఐ భిక్షపతి**



కేసముద్రం ఫిబ్రవరి 19 (ప్రభాత గమనం) : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ బిక్షపతి అన్నారు. గురువారం కేసేముద్రం మండలం కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్,కళాశాలలోని విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి మత్తు పదార్థాలతో విద్యార్థులు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. చెడు అలవాట్లకు లోను కాకుండా పట్టుదలతో చదువుకోవాలన్నారు. ఉన్నతంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి, తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్,ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, సురేందర్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, హెల్త్ కేర్, ప్రవళిక పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ త్యాగాలు చిరస్మరణీయం

**- ఉప్పరపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు**



కేసముద్రం ఫిబ్రవరి 19(ప్రభాత గమనం) : శివాజీ మహారాజ్ భారత జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమార స్వామి పేర్కొన్నారు. గురువారం గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను శివాజీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత కుమార స్వామి మాట్లాడుతూ.. శివాజీ చూపిన ధైర్యం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య, ఎల్లబోయిన సారయ్య, మహేశ్వరచారి, వార్డ్ సభ్యులు బండారు యాకమ్మ గోపి, సూధగాని మమత విజేందర్, మంద ప్రవీణ్, ఎలబోయిన కరుణాకర్, సీనియర్ జర్నలిస్టు రాజు, ఉపేందర్, సంతోష్ పాల్గొన్నారు.

## వచ్చే నెల 15లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ

**: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



ప్రభాత గమనం, హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల నేపథ్యంలో హైకమాండ్‌తో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్, మార్చి 15లోపు రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం తెలంగాణలో పార్టీ బలోపేతం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారని చెప్పారు. రాష్ట్రంలో 80 శాతం ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విధి విధానాలపై కూడా చర్చ జరిగినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. బడ్జెట్‌కు ముందు జరిగిన ఈ ఢిల్లీ పర్యటన రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



## బాధిత కుటుంబానికి మర్రి నారాయణ పరామర్శ..

కేసముద్రం ఫిబ్రవరి 19(ప్రభాత గమనం) : కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ఆర్ఎం వైద్యులు అంబాల బిక్షపతి సతీమణి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు అంబాల భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి సర్పంచ్ పవన్, మాజీ సర్పంచ్ గాండ్ల వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, భర్త అంబాలా భిక్షపతి, కుమారులు అంబాల భాస్కర్, మురళీ, కిరణ్ పాల్గొన్నారు.

## 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- రెండు వారాల పాటు కొన సాగింపు
- 28న రాష్ట్ర బడ్జెట్..
- గతేడాది కంటే మెరుగైన పద్దు తేవాలనేది సర్కార్ ఆకాంక్ష
- ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్ర మార్క ఆధ్వర్యంలో కసరత్తు



అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 10 నుంచి 15 రోజుల పాటు ఈ సభలు సాగే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడతారు. గత ఏడాది కంటే ఈసారి నిధుల కేటాయింపులు భారీగా ఉంటాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. దీనికి అనుగుణంగానే ఆర్థిక శాఖ అధికారులు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. మహాలక్ష్మి, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులపై స్పష్టత రానుంది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల పనులపై చర్చ సాగవచ్చు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించే వీలుంది. సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులు, విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి అంశాలపై సభలో చర్చలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిరుద్యోగ భృతి, ధరణి సమస్యలు, రుణమాఫీ అమలు వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. కృష్ణా, గోదావరి జలాల వివాదాలు కూడా చర్చకు రావచ్చు. శాంతిభద్రతల పరిస్థితి, డ్రగ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వం వివరణ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. బడ్జెట్ కేటాయింపుల ద్వారా సామాన్యులకు చేకూరే లబ్ధిని ప్రభుత్వం వివరించనుంది.